## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIII/69/2022**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 31.08.2022 (బుధవారం) నుండి 04.09.2022 (ఆదివారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

### గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో **అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు** వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 27-34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

### రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ **తేలికపాటి నుండి** ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 30-36 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

### వరి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారుమళ్ళలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పిలకలు లేదా దుబ్బు చేసే దశలో గల వరి పంటలో కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశమున్నది. ఒక వేళ గమనించినట్లయితే నివారణకు, 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు లేదా 4 కిలోల క్లోరాంట్రినిలిప్రోల్ 0.4జి గుళికలను వేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో బాక్టీరియా ఎండు తెగులు సోకే అవకాశం కలదు నివారణకు 30 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ + 2 గ్రా. ప్లాంటోమైసిన్ మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో ఉల్లికోడు ఆశించే అవకాశం ఉన్నందున పురుగు ఉధృతిని గమనించవలెను.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో తాటాకు తెగులు గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2.5 మి.లీ క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో ఆకుముడత గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### మొక్కజొన్న

- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మొక్కజొన్నలో బాక్టీరియా కాండం కుళ్ళు తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినాచో నివారణకు తెగులు ఆశించిన మొక్కలను పొలము నుండి తీసి దూరంగా పారవేయాలి. మురుగు నీటి కాలువలు ఏర్పరుచుకొని మొక్కజొన్నలో నీళ్ళు నిలబడకుండా తీసివేయాలి. 35% క్లోరిన్ కలిగిన బ్లీచింగ్ పౌడర్ ను ఎకరాకు 4-5 కిలోల చొప్పున సాళ్ళలో వెదజల్లాలి.

## ప్రత్తి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రత్తిలో పేనుబంక గమనించడమైనది. నివారణకు 5 మి.లీ వేపనూనె + 0.25 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో తామర పురుగులు మరియు పచ్చదోమ గమనించడమైనది. నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా ఫ్లోనికామిడ్ లేదా 0.75 మి.లీ. సల్ఫాక్సాఫ్లోర్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పండాకు తెగులు గమనించినట్లయితే మెగ్నీషియం ధాతు లోప నివారణకు 10 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు నివారించడానికి 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించడమైనది. పురుగు ఉనికిని గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని వరుసగా 3 రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు గమనించినట్లయితే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నివారణకు, 1.5 గ్రా. థయోడికార్బ్ లేదా 2 మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## సోయాచిక్కుడు

- సోయాచిక్కుడు పంటలో కాండం తొలిచే ఈగ గమనించడమైనది. నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడు పంటలో పెంకు పురుగు గమనించడమైనది. నివారనకు, పురుగు గమనించిన వెంటనే 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో ఆకుమచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 2.5 గ్రా. కార్బెండజి మ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోర్‌పైరిఫాస్ లేదా 1 మి.లీ. నోవల్‌యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- **ప్రస్తుత పరిస్థితులలో కందిలో 5 గ్రా. మల్టి-కె ను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో ఫైటాప్తోర ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో ఆకుచుట్టు పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు గమనించినచో, నివారణకు 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

-------------------------------------------------------------------------------------------

ప్రకటన: సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్

ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIII/69/2022**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

## FROM DATE: 31.08.2022 (Wednesday) TO 04.09.2022 (Sunday)

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During the last three days heavy rains at isolated places and light rainfall occurred at many places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 29-35$^0$C and 21-26$^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at isolated places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 30-36$^0$C and 21-27$^0$C respectively.

# Weather based Agromet Advisories

### Rice

- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice nurseries. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.5 g or Isoprothiolane @ 0.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Stem Borer in rice which is at Tillering stage. To control, apply Carbofuran 3G @ 10 kg or Chlorantriniliprole 0.4 G @ 4 kgs per acre.
- Prevailing weather conditions are congenial for the incidence of BLB in Rice. To control, spray Copper-Oxy-Chloride @ 30 g + Plantomycin @ 2 g per liter of water twice at weekly interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Gall Midge in rice. Monitor the incidence of the pests.
- Prevailing weather conditions are congenial for the incidence of Hispa in Rice. To control, spray Profenophos @ 2 ml or Chlorpyriphos @ 2.5 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Leaf Folder in Rice. To control, spray Cartap Hydrochloride @ 2 g or Chlorantriniliprole @ 0.4 ml per litre of water.

### Maize

- To control Fall Army Worm in maize, spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water around the whorls.
- Prevailing excess moisture conditions are congenial for the incidence of stalk rot. If noticed, uproot the infested plants and throw away from the field, drain out the excess water from the field and apply 4-5 kgs of 35% Chlorine containing Bleaching Powder between the crop rows.

### Cotton

- Prevailing weather conditions are congenial for the incidence of Aphids in Cotton. To control, spray Neem Oil @ 5 ml + Imidachlopride @ 0.25 ml or Acetamiprid @ 0.2 g or Fipronil @ 2 ml per liter of water.
- If incidence of Jassids and Thrips are noticed, spray Fipronil @ 2 ml or Flonicamid @ 0.3 g or Sulfoxaflor @ 0.75 ml per liter of water.
- After cessation of rains, apply 25 kg urea and 20 kg Muriate of Potash per acre as 1st top dressing at 20 days after sowing of Cotton crop by pocketing method at 07-10 cm away from the plants.
- Incidence of Reddening of Leaves is noticed in Cotton. To control, spray Magnesium Sulphate @ 10g per litre of water.
- Incidence of Bacterial Leaf Spot is noticed in Cotton. To control, spray Copper-Oxy-Chloride @ 3 g or Carbendazim @ 1 g per liter of water.

- Incidence of Pink Boll Warm is noticed in Cotton. To monitor install 4 Pheromone traps per acre and control measures may be taken up after observing 7-8 adults insects for consecutive three days. To control, spray Thiodicarb @ 1.5 g or Chlorpyriphos @ 2 ml per liter of water.

**Soybean**

- Incidence of stem fly is noticed. To control, spray Acephate @ 1.0 g per litre of water.
- Incidence of Stem girdle is noticed. To control spray Chlorpyriphos @ 2.5 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for Leaf spot in soybean. To control, spray Carbendazim+ Mancozeb @ 2.5 g per liter of water.
- The incidence of Spodoptera is noticed. To control, spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 1 ml per liter of water.

**Redgram**

- Prevailing weather conditions are favorable for incidence of Phytophthora stem blight disease in Redgram. If observed, to control soil drench with Metalaxyl @ 2 g per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Leaf Webber in Redgram. If observed, to control spray Chlorpyriphos @ 2.5 ml per liter of water.
- Farmers are advised to take up spraying of Multi K @ 5 g per liter of water in Redgram.

**Vegetables**

- If incidence of Damping off is noticed in Tomato, Brinjal, Chilli and Marigold nurseries, drench nursery bed with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

**Livestock**

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals
  - Deworming in Sheep

**Senior Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**